News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :223 | ఖమ్మం | మంగళవారం సెప్టెంబర్ 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హైడ్రాను బద్నాం చేస్తున్నారు..

### కబ్జా నుంచి 50 వేల కోట్ల భూముల్ని కాపాడినం



- ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన భూములను రక్షించాం: హైడ్రా కమిషనర్
- ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్
- హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
- డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్

కొందరు సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. చిన్నపిల్లలతో ఏదో మాట్లాడించి హైడ్రాను బద్నాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. భూ కబ్జాలను కూడా హైడ్రా కాపాడుతుందన్నారు. ఇప్పటి వరకు 95 ఆపరేషన్స్ చేసిన హైడ్రా.. 923 ఎకరాల స్థలం కాపాడిందని చెప్పారు. దీని విలువ 45 వేల నుంచి 50 వేల కోట్లు ఉంటుందన్నారు.

వివరాలు 2లో..



## భూ సేకరణ, పరిహారంలో..
# ఆలస్యం చేస్తే వేటు వేస్తాం..

### అధికారులకు సీఎం హెచ్చరిక

**హైదరాబాద్, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ పర్మిషన్ కోసం ప్రయత్నించండి**


- గ్రీన్ ఫీల్డ్ హైవే రూట్ మ్యాప్‌పై తుది నిర్ణయం తీసుకోండి
- ట్రిపుల్ ఆర్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్డు నిర్మించాలె
- జాతీయ రహదారులపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారం నిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు రేవంత్ .

వివరాలు 2లో..

వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

## ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?



- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ ఉన్నట్లు సమాచారం
- ఘటనా స్థలం నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం
- ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు

వివరాలు 2లో..

## సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు



- సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శించిన హరీశ్‌రావు
- మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ
- శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్

వివరాలు 2లో..

## తెలంగాణ పోలీసులపై బీహార్ కార్మికుల దాడి

- ఫ్యాక్టరీలో జరిగిన ఓ ప్రమాదంలో బీహార్‌కు చెందిన కార్మికుడు మృతి
- తోటి కార్మికుడి మృతికి పరిహారం చెల్లించాలంటూ డిమాండ్
- యాజమాన్యం స్పందించకపోవడంతో కార్మికుల ఆగ్రహం

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తోటి కార్మికుడి మృతికి నష్టపరిహారం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ బీహార్‌కు చెందిన వలస కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వారు ఫ్యాక్టరీపై దాడి చేయడమే కాకుండా, శాంతిభద్రతలను

వివరాలు 2లో..



## అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

- అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం
- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి

అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా,

వివరాలు 2లో..





### సమస్యలు తీరకుంటే స్థానిక
## సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

- కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు
- ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్
- స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..

తెలంగాణ ప్రాజెక్టు.. ఎన్ఓసీ జారీ చేసేందుకు

## ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ఓకే

- ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ఓసీ జారీ చేయాలని విష్ణుదేవ్ సాయ్‌ని కలిసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ముంపు ప్రాంత భూసేకరణ, పరిహారం చెల్లిస్తామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎన్ఓసీ జారీ చేసేందుకు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి అంగీకారం




గోదావరి నదిపై తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయడానికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ అంగీకరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం రాయ్‌పూర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ఓసీ జారీ చేయాలని కోరారు. సహాయ, పునరావాస చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఎన్ఓసీ జారీ చేయడానికి విష్ణుదేవ్ సూత్రప్రాయంగా

వివరాలు 2లో..

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## ప్రతి వర్గానికీ ప్రయోజనం




- జీఎస్టీ ఆదాతో అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం
- దేశ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ

దిల్లీ: తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ఖర్చులను తగ్గించి సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. "ఈరోజు దేశవ్యాప్తంగా జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయి. అవి ప్రజలపై అనుకూల ప్రభావం చూపడం ప్రారంభమైంది. జీఎస్టీ మిగులు సంబరాలకు అంకురార్పణ జరిగింది" అని భారతీయులందరినీ ఉద్దేశించి సోమవారం రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. దీన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2047 నాటికి

వివరాలు 2లో..

## హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం
- బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- పలు ప్రాంతాల్లో మోకాలి లోతు వరకు నిలిచిన నీరు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్,

వివరాలు 2లో..

# భూ సేకరణ, పరిహారంలో.. ఆలస్యం చేస్తే వేటు వేస్తాం..అధికారులకు సీఎం హెచ్చరిక

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (NHAI), జాతీయ రహదారుల విభాగం (NH), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (MoRTH), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ సూచించారు. భూ సేకరణను పూర్తి చేయడమే కాకుండా పరిహారం తక్షణమే అందేలా చూడాలని చెప్పారు. రీజినల్ రింగు రోడ్డు (RRR) ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాలను నివృత్తి చేస్తున్నప్పటికీ కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్ఏఐ అధికారులను సీఎం ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలని కోరినప్పుడు, ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు.

ఆర్ఆర్ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలు రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడొద్దు. సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలి. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు ఎన్‌హెచ్ఏఐ సహకరించాలి. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలి. భారత్ ఫ్యూచర్ సిటీ – అమరావతి – మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం.ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుంది. హైదరాబాద్ – విజయవాడల మధ్య 70 కి.మీ దూరం తగ్గడంతో పాటు సరుకు రవాణాతో దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ, ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఏర్పడుతుంది.ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నాం, బెంగళూర్ – శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ –అమరావతి మధ్య రైలు మార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉండటమే కాకుండా లాభసాటిగా ఉంటుంది.

హైదరాబాద్ – శ్రీశైలం మార్గంలో రావిర్యాల – మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు" అని వివరించారు.హైదరాబాద్ – మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్–మంచిర్యాల – నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఏఐ అంగీకరించాలి.

మంచిర్యాల – వరంగల్ – ఖమ్మం – విజయవాడ జాతీయ రహదారి (NH-163G), ఆర్మూర్ – జగిత్యాల – మంచిర్యాల (NH-63), జగిత్యాల – కరీంనగర్ (MH-563), మహబూబ్‌నగర్ – మరికల్ – దియోసుగూర్ (NH-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రశ్నించారు.అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు.

జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపైనా సీఎం సమీక్షించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో స్వయంగా కలిసి మాట్లాడుతానని చెప్పారు రేవంత్ .

# హైడ్రాను బద్నాం చేస్తున్నరు..

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడిన రంగనాథ్..' గాజుల రామారంలో కబ్జాలో ఉన్న నిర్మాణాలను మాత్రమే కూల్చేశాం. కాళీగా ఉన్న ఇండ్లను మాత్రమే కూల్చాము. 621 ఇండ్లల్లో ప్రజలు ఉండడంతో ఆ ఇళ్లను కూల్చలేదు. కొందరు స్థానిక రౌడీ షీటర్లు కబ్జా చేసి.. చిన్న చిన్న గదులు నిర్మించి అందులో పేదవారిని ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ఎదురు డబ్బులు ఇస్తూ ఆ ఇళ్లల్లో ఉంచుతున్నారు. కొందరు డబ్బులు పెట్టి కొన్న వాళ్ళు కూడా ఉన్నారు. వాళ్ళు ముందుకొచ్చి ఎవరి నుంచి కొన్నారో చెబితే.. వారికి న్యాయం చేయడానికి హైడ్రా సిద్ధంగా ఉంది. సోషల్ మీడియాలో ఎవరికి నచ్చినట్లు వాళ్ళు వేస్తున్నారు. ప్రజలు సోషల్ మీడియా విషయంలో అప్రమతంగా ఉండాలి. సోషల్ మీడియాపై మాట్లాడాలని అనుకోవడం లేదు. వర్టేక్స్, వాసవి విషయంలో హైడ్రా కుమ్మకైందని చాలామంది అంటున్నారు. ఎక్కడైనా ఎంక్వయిరీ చేసుకోచ్చు. వార్టెక్స్ పై మొదట కేసు పెట్టింది హైడ్రానే . ముసాపేట్ లో నాలా ఎంక్రోచ్ చేస్తే వాసవి పై కూడా కేసు పెట్టాం. వర్టేక్స్ విషయంలో కాల్ డేటా తీస్తే నిజాలు బయటకు వస్తాయి. కబ్జాలు తొలగించే సమయంలో కొందరు చిన్న పిల్లలతో వీడియోలు పెట్టి ట్రోల్ చేస్తున్నారు. ఫాతిమా కాలేజ్ సల్కం చెరువు ప్రిలిమినరి నోటిఫికేషన్ మాత్రమే వచ్చింది. ఫైనల్ ప్రిలిమినరి నోటిఫికేషన్ పూర్తి అయ్యాక ఎం చేయాలో చేస్తాం. గాజులరామారంలో ఎవ్వరికి టైం ఇవ్వలేదు. హైడ్రా ఎవరి ఇంటికి కరెంటు కట్ చేయలేదు. నివాస గృహాలను ఎక్కడ కూడా కూల్చివేతలు చేపట్టలేదు. నివాస గృహాలను హైడ్రా కూల్చదు. గాజుల రామారంలో గతంలో రెవెన్యూ వాళ్ళు అనేక సార్లు నోటీసులు ఇచ్చారు. ప్రతీది హైడ్రాకు అపాదిస్తున్నారు. మాకున్నది చిన్న ఆర్గనైజేషన్. నాలాలకు సెపరేటుగా ఏజెన్సీ లు ఉన్నాయి. గాజుల రామారం కబ్జాల్లో రౌడీ షీటర్లతో పాటు పొలిటిషన్స్ కూడా ఉన్నారు. కబ్జా చేసిన పొలిటిషన్స్ పేర్లు గవర్నమెంట్ కి ఇచ్చాము. వెర్టెక్స్ తో హైడ్రా రాజీ పడిందని మాట్లాడే చిల్లర మాటలు ఆపుకోవాలి. నాళాలు కబ్జా చేస్తే వాసవి పై కేసు పెట్టించాం. కేసు పెట్టడం వల్ల బిల్డర్స్ కి రావాల్సిన ఫండ్స్ కూడా ఆగిపోయాయిజ. కబ్జాలు తొలగించే సమయంలో కొందరు యూట్యూబర్స్ చిన్న పిల్లలను పెట్టి ఏదో మాట్లాడించి, హైడ్రా పై నెగటివ్ గా వేస్తున్నారు. కబ్జాలను అలాగే వదిలేద్దమా?

ఈ మధ్య కాలంలో క్లౌడ్ బరెస్ట్ జరుగుతుంది. మొన్న కుత్బుల్లాపూర్ లో 18 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం హైదరాబాద్ లో కురుస్తుంది .నాలాల పునరుద్దరణ చేయాల్సిన అవసరం ఉంది. రాబోయే 100 ఏళ్ల కు అనుగుణంగా నాలా వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు డిజాస్టర్ మేనేజ్మెంట్ కోసం 51 టీమ్స్ ఉన్నాయి. వాటిని 71 %ణ=ఖీ% టీమ్స్ కు పెంచాలని ప్రభుత్వం దృష్టిలో పెట్టాం. ఇంకా నాలాల్లో డీ సిల్టింగ్ కూడా చాలా ముఖ్యమైంది.. అందుకోసం డీ సిల్టింగ్ కు హైడ్రా పెద్ద పీట వేయాలని నిర్ణయించాం. నాలాల్లో మొన్న ముగ్గురు కొట్టుకుపోయారు.. అందులో ఒక్కరి బాడీ వలిగొండలో దొరికింది..మిగతా వారి కోసం హైడ్రా తీవ్రంగా శ్రమించింది.. ఫ్లోటింగ్ ఎక్కువ గా ఉండడం తో ఇంకా దొరకలేదు. గేట్లు కూడా తెరవడంతో ఎక్కడో ఓ చోట దొరికే అవకాశం ఉంది'. అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టు.. ఎన్‌ఓసీ జారీ చేసేందుకు

# ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ఓకే

- మొదటి పేజి తరువాయి

అంగీకారం తెలపడంతో ఉత్తమ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో నీటి లభ్యతను పెంచడానికి గోదావరిపై 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్టు వెనుక జలాల వల్ల ఛత్తీస్‌గఢ్‌లో కొంత భాగం ముంపునకు గురవుతోంది. ముంపు ప్రాంతంలో భూసేకరణ, పరిహారం చెల్లించే విషయంపై ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో చర్చించారు. ఇదే అంశంపై ఎన్‌ఓసీ జారీ చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, విష్ణుదేవ్ సానుకూల స్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఒక ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని వివరిస్తూ ఒక హామీ పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఎన్‌ఓసీ అనేది కేంద్ర జల సంఘం ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతి అని, అది లేనిదే ప్రాజెక్టు ముందుకు సాగదని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ విస్తృతంగా లాభపడినా ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలోని భూపాలపట్నం తహసీల్‌లోకి విస్తరించి ముంపు కలిగిస్తుందని ఆయన అంగీకరించారు. సుమారు 13.06 హెక్టార్ల భూమి, 54.03 హెక్టార్ల నది ప్రాంతం, 6.35 హెక్టార్ల నాళా భూమి ప్రభావితమవుతాయని ఆయన వివరించారు. ఈ ప్రభావంపై ఛత్తీస్‌గఢ్ ఇదివరకే తన ఆందోళనలను వ్యక్తపరిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఆందోళనలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించి, వాటిని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. ముంపుతో ముడిపడిన అన్ని ఖర్చులను, ఛత్తీస్‌గఢ్ పరిధిలోని భూసేకరణ, పునరావాస బాధ్యతలను తెలంగాణ ప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికాతో దౌత్యంలో

# కేంద్రం విఫలం

- మొదటి పేజి తరువాయి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.

# తెలంగాణ పోలీసులపై బీహార్ కార్మికుల దాడి

- మొదటి పేజి తరువాయి

అదుపు చేసేందుకు వచ్చిన పోలీసులపైనా ఎదురుదాడికి పాల్పడ్డారు.వివరాల్లోకి వెళితే, ఇటీవల దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ఓ ప్రమాదంలో బీహార్‌కు చెందిన కార్మికుడు మరణించాడు. మృతుడి కుటుంబానికి యాజమాన్యం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని తోటి కార్మికులు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయితే, వారి అభ్యర్థనలను యాజమాన్యం పట్టించుకోకపోవడంతో కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది.ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్న కార్మికులు ఒక్కసారిగా ఆందోళన తీవ్రం చేశారు. ఫ్యాక్టరీ కార్యాలయంపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. అక్కడున్న అధికారులపైనా దాడికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కార్మికులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు.అయితే, కార్మికులు పోలీసులతో వాగ్వాదానికి దిగి, వారిపైకే రాళ్లు రువ్వారు. ఈ దాడిలో పోలీసు వాహనం పాక్షికంగా ధ్వంసమైంది. కార్మికుల ఆందోళనతో ఫ్యాక్టరీ పరిసరాల్లో భయానక వాతావరణం నెలకొంది. ప్రస్తుతం పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

- మొదటి పేజి తరువాయి

నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారు.గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?

:మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుం టున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగా లకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్

కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది.

## సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ,

హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది పోయి, చేదు వార్తతో వారిని తీవ్ర నిరాశకు గురిచేశారని సోమవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు.సంస్థకు వచ్చిన మొత్తం లాభం రూ. 6,394 కోట్లను కాకుండా, కేవలం రూ. 2,360 కోట్ల నుంచి మాత్రమే బోనస్ లెక్కించడం దారుణమని హరీశ్‌రావు ఆరోపించారు. పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి చూపడం ద్వారా కార్మికులను ప్రభుత్వం వంచిస్తోందని అన్నారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో 50% వాటాకు కోత విధించారని ఆయన గుర్తుచేశారు. కష్టపడి పనిచేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ నికర లాభం నుంచే కార్మికులకు వాటా ఇచ్చామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం లాభంలో మూడో వంతు పక్కనపెట్టి మిగిలిన దానిలో వాటా ఇవ్వడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. గతేడాది భవిష్యత్ ప్రణాళికల కోసం కేటాయించిన రూ. 2,283 కోట్లు ఏమయ్యాయో తెలియదని, ఇప్పుడు మరో రూ. 4,034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారని ఆరోపించారు. కార్మికుల హక్కుగా రావాల్సిన వాటాను ఎవరి జేబుల్లోకి మళ్లిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించినట్లుగానే మొత్తం నికర లాభంపై 34 శాతం బోనస్‌గా ప్రకటించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

# యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటుతున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు.పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

## హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- మొదటి పేజి తరువాయి

పెద్ద అంబర్‌పేట మొదలైన ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచిపోయింది. ఖైరతాబాద్ – రాజ్ భవన్ రోడ్డులో మోకాలి లోతు వరకు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా మరియు జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ప్రతి వర్గానికీ ప్రయోజనం

- మొదటి పేజి తరువాయి

'వికసిత భారతాన్ని' ఆవిష్కరించాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు ఈ సంస్కరణలు అనివార్యమయ్యాయని తెలిపారు. "ఈ సంవత్సరం పండగ సీజన్ మరో సంతోషాన్ని తెచ్చిపెట్టింది. మేం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు రైతులు, మహిళలు, యువత, పేద, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయి. దుకాణదారులు జీఎస్టీ సంస్కరణలకు పూర్వం, తరువాత అంటూ ధరల బోర్డులు పెట్టడం ఆనందంగా ఉంది. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకూ ఆదాయపన్నును సున్నా శాతానికి తగ్గించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగించాం. ఆదాయపన్ను రాయితీ, జీఎస్టీ సంస్కరణల్ని కలిపితే దేశ ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతున్నాయి. 2017లో ప్రారంభమైన జీఎస్టీ.. ప్రజలు, వ్యాపార సంస్థలను బహుళ పన్నుల జాలం నుంచి విముక్తి కలిగించింది. తాజా సంస్కరణలు 'ఆత్మనిర్భర్ భారత్' ఆవిష్కారానికి దోహదపడతాయి. దుకాణదారులు, వ్యాపారులు భారత్‌లో ఉత్పత్తయిన వస్తువుల్ని మాత్రమే విక్రయించాలి. ఈ పండగ సీజన్‌లో జీఎస్టీ ఆదా ఉత్సవాన్ని జరుపుకొందాం" అని మోదీ పిలుపునిచ్చారు.

# విద్యార్థులు హక్కుల కోసం పోరాడాలి...

- ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ఉద్యమిద్దాం..
- గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మిద్దాం..
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్.
- ఏఐఎస్ఎఫ్ లో చేరిన పలువురు విద్యార్థులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 22, విద్యార్థులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం బూడిదిగడ్డకు చెందిన పలువురు విద్యార్థులు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ లో చేరారు. సంఘంలో చేరుతున్న వారికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఏఐఎస్ఎఫ్ కండవాలను వేసి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, బిజెపి అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి విద్యారంగంలో అసమానతలు తీసుకురావడానికి కులాల పేరుతో మతాల పేరుతో దేవుళ్ళ పేరుతో పాఠ్యాంశాలను రూపొందించేందుకు ప్రణాళిక రచిస్తుందని విమర్శించారు. నూతనంగా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలకు అవసరమైనటువంటి మౌలిక వసతులను కల్పించకుండా, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమాలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించాలి అనే లక్ష్యంతో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ స్వాతంత్ర ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అనేక పోరాటాలు చేసి నేడు కొద్దో గొప్పో ప్రభుత్వ విద్యా రంగం ఈ స్థాయిలో ఉండటానికి కారణం ఏఐఎస్ఎఫ్ పోరాటాలేనని ఈ తరుణంలో ప్రస్తుతం విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని, గ్రామ గ్రామాన విద్యార్థి ఉద్యమాలను నిర్మించి ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా విద్య వైద్యం అందించేందుకు, డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేంతవరకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్ నాయకులు వరుణ్ కళ్యాణ్ మహేష్ వంశీ సాయి తదితరులు పాల్గొన్నారు

# MBBS సీటు సాధించిన మనీషాకు ఘన సత్కారం



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థి కావటంతో పాఠశాలలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెను శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆమె మున్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్ ఉపాధ్యాయులు రేణుక, పార్వతి, సురేష్, కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రైతు పోటు రంగారావుకు ఘన సన్మానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 22,ఇటీవల "యూత్ ఫర్ యాంటీ కరప్షన్" సంస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ రైతు విభాగంలో ఎన్నుకొని సన్మానించిన పోటు రంగారావు ను ఐటిసి టి ఎన్ టి యు సి , మిత్రపక్షాలు మరియు రైతు సోదరులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని పోటు రంగారావు ను సన్మానించడం జరిగింది. భద్రాచలం నందు గల కాకతీయ ఫంక్షన్ హాల్ ( కమ్మ సంఘం బిల్డింగ్ ) నందు ఐటిసి టి ఎన్ టి యు సి అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కమ్మ సంఘం కమిటీ సభ్యులు హోమ్ నీడ్స్ రామారావు, వీరయ్య , చల్లగుల్ల నాగేశ్వరరావు పాల్గొని రంగారావు గారిని సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా వక్తలు రంగారావు అటు కార్మిక నాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వం చే శ్రమశక్తి అవార్డుని పొందడంతో పాటు వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో తన వయసును పట్టించుకోకుండా వందల ఎకరాలలో జామ్ ఆయిల్ ను సాగు చేస్తున్నారు అని కొనియాడారు

ఈ సన్మాన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , ఐ టి సి పరిశ్రమ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, ఐటిసి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, గల్లా నాగభూషయ్య, మహబూబాబాద్ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకులు కొండపల్లి రామచంద్రరావు, పినపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టం నారాయణ దొర, బూర్గంపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావు, భద్రాచలం సిపిఎం నాయకులు నర్సారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర రావు , భద్రాచలం టిఆర్ఎస్ నాయకులు మానే రామకృష్ణ ,బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి , కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఇంగువ రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, టిఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి ఐటీసీ పరిశ్రమ కాంట్రాక్టర్లు పాకాలపాటి దుర్గాప్రసాద్, సత్యనారాయణ , టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని పోటు రంగారావు ని సన్మానించారు.ు

# సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ వేడుకలు



సెప్టెంబర్ 22 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల కేంద్రంలోనీ ఆరోగ్యకేంద్రం లో పోషణ మాసం వేడుకలు వడియారం అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు, గర్భిణీలు బాలింతలు సరైన పోషక ఆహారం తీసుకోవాలి, గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు శనగపప్పు ఎర్ర పప్పు పెసరపప్పు కందిపప్పు ఉడికించిన కోడి గుడ్లు ఎర్రద్రాక్ష పల్లీలు ఆకుకూరలు పుంట్టికుర తోటకూర పూదిన బీట్ రూట్ క్యారెట్ ఇలాంటి పోషణ పదార్థాలు తీసుకోవాలి అప్పుడే బాలింతలు గర్భిణీలు సరైన బలంగా ఉంటారు పోషణ పదార్థాలు తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారు పోషణ మాసం ద్వారా ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో వడియారం అంగన్వాడి, టీచర్స్ రమాదేవి, రాణమ్మ, స్రవంతి, రేణుక, మాధవి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణీలు బాధితులు పాల్గొన్నారు,

## పంచాయతీ భవనంలో పశువులు,



సెప్టెంబర్ 22 (సీ కే న్యూస్) చేగుంట

8 ఏళ్లుగా అయిన పూర్తికాని భవనం
నిధులు లేవని సాకుతో నిర్మాణాలు నిలిచాయి
భవనం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

చేగుంట మండల్ కసన్ పల్లి గ్రామ పంచాయతీ భవనం నిధులు లేక నిర్మాణం పూర్తి కాకపోవడంతో, నిధులు కరువుతో అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం,తో 8 సంవత్సరాలు గడిచిన, నేటికీ భవనం పూర్తి కావడం లేదు, నిధులు సరిపోవడంలేదని సాకుతో నిర్మాణాలు మధ్యలోనే వదిలివేసిన, అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు అని, ఆసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనానికి మోక్షం ఎన్నడు లభిస్తుందని ఆయా గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది ఎదురుచూస్తున్నారు, 2015 లొ అప్పటి ప్రభుత్వం 16 లక్షలు నిధులు మంజూరు చేసింది, కానీ భవనం పూర్తి కాలేదు, కాంట్రాక్టర్ నిధులు సరిపోడం లేదని సాకుతో మధ్యలోనే వదిలివేయడం జరిగింది అని గ్రామస్తులు ఆవేద వ్యక్తం చేశారు, ప్రత్యేక గ్రామపంచాయ తీగా 20 సంవత్సరాలు దాటినా,పంచాయతీకి సొంత భవనం లేక,గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించేందుకు స్థలం లేక, అంగన్వాడి భవనం,బస్టాండ్లో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ కార్యక్రమాలు కూడా రోడ్డు పైనే నిర్వహించాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు,

# 50 కేజీల బియ్యం వితరణ.



- సాక్షి డిజిటల్ న్యూస్ భద్రాచలం రిపోర్టర్ గడ్డం సుధాకర్ రావు.
- బహుజన్ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏవి రావు.
- లివర్ వ్యాధితో బాధపడుతున్న నాగరాజు కుటుంబానికి చేయూత.
- అందరూ తమవంతుగా సహకరించాలని వారు విజ్ఞప్తి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 22,భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీ

చంద్రుగొండ నాగరాజు గత నెల రోజుల నుంచి లివర్ వ్యాధితో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నాడు రేక్కాడితే గాని డొక్కాడని వారి కుటుంబానికి చేదోడుగా నిలవాలని సాక్షి డిజిటల్ న్యూస్, భద్రాచలం రిపోర్టర్ గడ్డం సుధాకర్ రావు అలాగే బహుజన్ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏవి రావు తమవంతు సహాయార్థం ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటాలని ఆపదలో ఉన్న నాగరాజు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని వారు సూచించారు నాగరాజు కు మెరుగైన వైద్యానికి ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ నిరుపేద కుటుంబానికి చేదోడుగా నిలవాలని వారు కోరారు నిలువ నీడ కూడా వీళ్ళకి లేదని అద్దే ఇళ్లల్లో ఉండి నాన అవస్థలు పడుతున్నారని అద్దెలు కట్టలేక కుటుంబాన్ని పోషించుకోలేక వారి ఘోష కన్నీటి పర్యంతం అవుతుందని వారు తెలిపారు భర్త లివర్ వ్యాధితో ప్రాణ ప్రాయస్థితిలో ఉండటం భారమంతా భార్య మీద పడటం ఇద్దరు పిల్లలు మతిస్థిమితం లేని ముసలి తల్లి ఆ కుటుంబ పోషణ ఆ భార్య మీద పడటం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న దీన పరిస్థితులను అధికారులు గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకోవాలని ఒక నిరుపేద కుటుంబాన్ని కాపాడాలని వారు స్థానిక ఎమ్మెల్యే అధికారులను ప్రభుత్వాన్ని కోరారు

# 20 సంవత్సరాల నుండి ఇల్లు లేక అనేక ఇబ్బందులకు గురి అయినామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్త పరిచారు.







సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 22 . యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ. ఇల్లు లేక గత 20 సంవత్సరాల నుండి గుడిసెలో రేకుల ఇంట్లో ఉంటూ వర్షం వచ్చినప్పుడు అనేక ఇబ్బందులకు గురి అయినామని మాకు ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు రావడం చాలా సంతోషం అని మాట్లాడినారు.

గ్రామ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం. మాజీ కోఆప్షన్ నెంబరు ఎస్.కె రసూల్ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ గ్రామ అభివృద్ధి గురించి మీడియాతో . రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చినంక గ్రామ అభివృద్ధి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో నిధులు తో గ్రామాభివృద్ధిని అన్ని రంగాలలో ఏర్పరచుకుంటున్నామని ఇంకా మా గ్రామానికి అత్యవసరంగా రెండు రోడ్లు కావాలని వేములకొండ నుండి లక్ష్మాపురం వెళ్లే బీటీ రోడ్డును పునర్నిర్మించాలని, వేములకొండ నుండి ముద్దాపురం వెళ్లే బిటి రోడ్డు కు నిధులు కేటాయించాలని ఇక్కడి ప్రాంతం ప్రజలు ఈ రెండు రోడ్లతోటి మమేకమై ఉన్నారని, గ్రామానికి ఇంకా ఇందిరమ్మ ఇండ్లు 30 వరకు కావాలని ఎమ్మెల్యేని గ్రామ కమిటీ సమక్షంలో కోరినామని,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినారని,ఎమ్మెల్యే కి ఎంపీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీడియా ద్వారా మాట్లాడినారు.

# అక్రమఇసుక తరలిస్తే కఠిన చర్యలు: ఎస్ ఐ వీరేందర్ -మూడు ట్రాక్టర్లు సీజ్



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 ట్రాక్టర్లను చింతకాని

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఓ ప్రకటనలో ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. .

# పెద్ద పండుగకు వస్తుండాల్సిందేనా....!

- సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు.
- బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన హాస్టల్ డైలీ వర్కర్లు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 22,గత పది రోజుల నుండి సమ్మె చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా తెలంగాణ పెద్ద పండుగ అయిన దసరా కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇకనైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి మా న్యాయమైన డిమాండ్లను నివేదించాలని కోరుతూ హాస్టల్ డైలీ వేస్ కార్మికులు ఐటిడిఏ కార్యాలయ ఆవరణతో పాటు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఆడి పాడి తమ నిరసనను తెలియజేశారు. పది నెల జీతాలు విడుదల చేయాలని పని భద్రత కల్పించాలని జీవో నెంబర్ 527 ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 కనీస వేతనాన్ని అందించాలని కోరుతూ ఆశ్రమ పాఠశాల డైలీ ఇమేజ్ కార్మికులు చేస్తున్న సమ్మె 11వ రోజుకి చేరుకుంది. సోమవారం డైలీ వెజ్ కార్మికులు బతుకమ్మతో ప్రదర్శనగా వెళ్లి ఐటిడిఏ పిఓ కార్యాలయం ఎదుట స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ ఆడి పారి తమ నిరసనను తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు కడుపు నింపే కార్మికులు పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వ పెద్దలు గాని పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైతే గిరిజన కార్మికులు మాత్రం కుటుంబాలతో కలిసి పస్తులు ఉండే పరిస్థితి రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకువచ్చారని విమర్శించారు. ఎమ్మెల్యేలతో మాట్లాడిన మంత్రులతో మాట్లాడిన సమస్యకు పరిష్కారం చూపని నేపథ్యంలో కార్మికులు బతుకమ్మతో తమ ఆవేదనను వెల్లబోసుకుంటున్నారని దసరా నాటికి కార్మికులకు రావలసిన పది నెల వేతనాలను విడుదల చేసి వారి కడుపు నింపాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హీరాలాల్ పద్మ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## అరూరు హెల్త్ సెంటర్లో ప్రత్యేక మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ.

డాక్టర్ శోభ మేడం ఆధ్వర్యంలో.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 22.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ను డాక్టర్ శోభ సమక్షంలో ఏర్పాటు చేసినారు.

మీడియా ద్వారా డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారికి అందుబాటులో ఉండే విధంగా అరూరు గ్రామంలో మెగా హెల్త్ సెంటర్ ప్రోగ్రాంలో నిర్వహించినామని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు గైనకాలజిస్ట్ లకు సంబంధించిన వారి చెకప్ కోసం ప్రత్యేకంగా ఈ మెగా క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 300 మంది వరకు హాజరై చెకప్ చేయించుకున్నారని.

ఈ మెగా క్యాంపుకు హాజరైన వారి అందరికీ అన్న ప్రసాదం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు,మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, కసిర బోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసి ఆయన స్వయంగా ఏర్పాట్లు చూసుకున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు వైద్య సిబ్బంది తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

## సంఘంలో ఉన్న ధనలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లు కు ఎమ్మెల్యేకి, కాంగ్రెస్ పార్టీకి,ఎలాంటి సంబంధం లేదు.

- మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 22.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి సమక్షంలో మండల నాయకులు హాజరై ప్రెస్ మీడియాతో మాట్లాడుతూ.

సంఘం గ్రామంలో ఉన్న ధనలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లు లో జరిగిన అవినీతి అవకతవకలకు కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని ఎవరైనా పార్టీని బదనాం చేస్తే ఊరుకునేది లేదని.

పార్టీని నష్టపరిచే విషయాలు పనులు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి నచ్చదని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయం గమనించాలని పార్టీ కార్యకర్త ఎవరైనా పార్టీని నష్టపరిస్తే అధిష్టానం షోకజ్ నోటీసు ఇచ్చి వివరణ తీసుకుంటుందని.

ఎవరి సొంత బిజినెస్ వారు చూసుకోవాలని ప్రతి విషయంలో ఎమ్మెల్యే పేరును కానీ పార్టీ పేరును కానీ వాడుకోవద్దని మీడియా ద్వారా హెచ్చరించినారు.

ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీపీ నూతి రమేష్ జిల్లా నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి గరిసే రవి తుమ్మల శ్రీనివాస్ బత్తిని సహదేవు జక్కజంగారెడ్డి బత్తిని లింగయ్య ఎస్ సత్తిరెడ్డి వంగాల అశోక్ గౌడ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారుద

## మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన త్రిబుల్ ఆరు రోడ్డులో భూమి కోల్పోయిన రైతులు.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 22.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో.

వలిగొండ తహసిల్దారికి త్రిబుల్ ఆర్ లో 160 ఎకరాలు భూమి కోల్పోయిన రైతులు ప్రొద్దుటూరు గ్రామం.ఎదురుల్లగూడెం గ్రామం. రెడ్ల రేపాక గ్రామం. మల్లేపల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో రైతులు వచ్చి మాకు న్యాయం చేయాలని ఒక ఎకరం కోటి రూపాయల నుండి ఒక కోటి 50 లక్షల వరకు ఓపెన్ మార్కెట్ విలువ ఉన్నదని.

పై అధికారులు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ గారు ఆర్డీవో గారు ఇట్టి విషయం గమనించాలని మేము అందరమూ చిన్న సన్నకారు రైతులమని దయచేసి అధికారులు మార్కెట్ విలువ ను దృష్టిలో ఉంచుకొని మాకు సరైన నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని మీడియా ద్వారా కోరుతూ మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో రైతులు యాదిరెడ్డి వెంకట్రెడ్డి వి వెంకటరెడ్డి కే వెంకటరెడ్డి మల్లారెడ్డి నవీన్ రెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిక్షపతి మోహన్ ఎల్లయ్య తానేష అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్, ఎదులపురం మున్సిపాలిటీ : స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు కళాశాల ఆవరణలో ప్రారంభమైన ఫ్రెషర్స్ డే వేడుకలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది సీనియర్ విద్యార్థులు కళాశాల లో నూతనంగా జాయిన్ ఐన జూనియర్ విద్యార్థులకి ఇచ్చే స్వాగత కార్యక్రమ మని ప్రతి ఒక్కరూ మంచిని అలవర్చుకొని దరిపల్లి క్యాంపస్ నందు రిసోర్సెస్ అనగా ఫాకల్టీ, లైబ్రరీ, గేమ్స్, స్పోర్ట్స్, ఎన్ సీ సీ మరియు స్టార్ట్ ఆఫ్ ది ఫెసిలిటీస్ నీ అందిపుచ్చుకోవాలని తద్వారా ఉన్నత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్స్ ఇచ్చే స్వాగతసత్కరలికి జూనియర్ విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటూనే వారి నుంచి మంచిని నేర్చుకొని తద్వారా మంచి అవకాశాలు అంది పుచ్చుకునేందుకు కళాశాల పూర్వ విద్యార్థుల అలుమ్ని కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా టాప్ ఏం ఎన్ సీ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించవచ్చు అన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ ఫ్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరిని పలకరించటం వలన మీ క్యారెక్టర్ మెరుగు పరచుకోవచ్చని అందరికీ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన దిశ టీం చైర్మన్ రేవతి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారితో మంచిగా మెలగాలని, తల్లిదండ్రులను, తోటి విద్యార్థిని విద్యార్థులను, గురువులను, పెద్ద వారిని అందరూ గౌరవించాలని కోరారు.ఈ సందర్భంగా డి డి యూ జే కె వై ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపస్ నందు చదువుతో పాటు ఆట పాట ల లో కూడా రాణించాలని కోరారు.ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఫ్రెషర్ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోదం, స్కిట్, సోలో, గ్రూప్ డాన్స్ మరియు ఆటలు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు చేసి జూనియర్ విద్యార్థులకు మార్గ నిర్దేశకులు అయ్యారు.ఈ కల్చరల్ కార్యక్రమంలో దసరా సందర్భంగా నృత్యం పౌర్ణమి సోలో మరియు అమ్మవారి గ్రూప్ డాన్స్ ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవి కుమార్, వెంకట్రావు లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జగన్నాధపురం కోడుమూరు సబ్ సెంటర్ లో యూరియా పంపిన విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ సంచాలాకులు ఎస్ విజయ చంద్ర



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఈ రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చింతకాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగన్నాధపురం కోదుమురు సబ్ సెంటర్ లో యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులందరూ కూడా యూరియాను పంటకు తగిన మోతాదులోనే యూరియాని వాడగలరని మోతాదుకు మించి వాడటం వలన అధిక తెగుళ్ళ మరియు చీడపీడలు రావడం జరుగుతుందని ఎవరు కూడా యాసంగి మొక్కజొన్నకు నిలవచేయరాదని రైతులను కోరడం జరిగింది నానో యూరియా కలుగు లాభాలను రైతులకు వివరించడం జరిగింది మండలానికి కావలసిన యూరియా అందుబాటులో ఉందని రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస సొసైటీ సీఈఓ మారగాని శ్రీనివాసరావు వ్యవసాయ విస్తీర్ణాధికారులు రాము తేజ అయోష కార్తీక్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## చింతకాని ఎస్ఐ ని కలిసిన నాగిలిగొండ గ్రామ శాఖ అధ్యక్షుడు పగడాల.




సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :చింతకాని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నూతనము గా విచ్చేసిన శ్రీ వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి నాయుడు ఉపాధ్యక్షుడు ఛాట్ల రాజశేఖర్ మద్ధిని. లక్ష్మయ్య, జోనల్ ఇన్చార్జి సట్టు .వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గోన్నారు.

## పొద్దుటూరు లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య : అనారోగ్యం నిమిత్తం వివిధ హాస్పిటల్ వైద్యం చేయించుకున్న ప్రొద్దుటూరు గ్రామ వాసులకు మన తెలంగాణ డ్యూప్యూటి సీఎం మధిర ముద్దుబిడ్డ మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎంర్ఫ్ ఫండ్ ద్వారా సుమారు 170000 చెక్కు ను అందచేయటం జరిగినది చెక్కు లు అందుకున్న వారు మన భట్టి కి అభినదనలు తెలియజేశారు ఈ చెక్కు ల పంపిణిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నం బ్రహ్మ చారి మరియు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రదినిధి కూరపాటి కిషోర్ మరియు వివిధ హోదాలో వున్నా గ్రామ నాయకులు పాల్గొన్నారు

## విలేఖరి పై అసభ్య పదజాలంతో దూషించి, అవమాన పరిచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు




టౌన్ పోలీస్ స్టేషన్లో 166 సెక్షన్ల కింద కేసు నమోదు

సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :మధిర లో ఆర్ వి కాంప్లెక్స్ వద్ద జరిగిన వివాదంలో మాటూరు గ్రామానికి చెందిన మోదుగు కిరణ్, కొత్త పవన్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి.. విధి నిర్వహణలో ఉన్న ప్రజాదర్బార్ మధిర నియోజకవర్గ ఇంచార్జి కటికల శ్యాంబాబు, విలేఖరి పై అసభ్య పదజాలంతో దూషించి తన వృత్తిని అవమానపరిచిన ఇద్దరు వ్యక్తుల పై మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో 166 సెక్షన్ల కింద కేసు నమోదు.. చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఈ విషయం పై ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి, కొంగర మురళి ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు బాలస్వామి చేకూరి వినోద్, కోశాధికారి పల్లపోతుల ప్రసాద్ మాట్లాడుతూ మీడియా పై మీడియాలో పనిచేస్తున్న విలేకరులపై అవమానపరిచిన దాడి, చేసిన సహించేది లేదని, వారు తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చింతకాని మండలం నూతన తాసిల్దార్ ను కలిసిన రేషన్ డీలర్స్



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఈరోజు నూతనంగా వచ్చిన తహసిల్దార్ ని మర్యాదపూర్వక కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన చింతకాని మండల రేషన్ డీలర్స్, మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## దసరా సెలవులు: విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులకు ఎస్పై సూచనలు



సెప్టెంబర్ 22 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ ఎస్సై విద్యాచరన్ రెడ్డి సూచించారు. చెరువులు, కుంటలు పొంగిపొర్లుతున్నందున పిల్లలను అటువైపు పంపవద్దని ఆయన సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో తెలిపారు. గ్రామాల నుంచి ఖేడ్ పట్టణానికి షాపింగ్ కు వచ్చేవారు త్రిబుల్ రైడింగ్ లేదా ఆటోలలో నిలబడి ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన హెచ్చరించారు.

## జగన్నాధపురం రైతు వేదిక ముందు ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వ్యక్తుల పైన కేసు నమోదు చేసిన . ఎస్ఐ వీరేందర్



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఈరోజు జగన్నాథం గ్రామ రైతు వేదిక వద్ద యురియా డిస్ట్రిబ్యూషన్ జరుగుతుండగా పందిలపల్లి గ్రామానికి చెందిన చెల్లా వెంకటేశ్వర్ రెడ్డి తన గ్రామంలో దుర్గామాత ప్రతిష్ట కోసం తెచ్చుకున్న బ్యాండ్ మేళం రైతు వేదిక వద్దకు రాగానే అక్కడున్న రైతులను చూసి అత్యుత్సాహంతో అతను బ్యాండ్ మేళం వాయించమనగా వారు రోడ్డు మీద వచ్చి వాయించగా అక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీనిపై వారు వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇక్కడ యూరియా డిస్ట్రిబ్యూషన్ కు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. %వా×% చింతకాని.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దర్వాజ్ ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :** గాంధీనగర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు దర్వాజా ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తురక ప్రియాంక మారగానీ శైలజ డేరంగుల ఉమారాణి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓర్సు వీరభద్రం ఎస్.కె మదర్ పందిళ్ళ రాములు ఏ శంకర్ చల్లా వెంకటేశ్వర్లు సైదులు నాగేంద్రబాబు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కనకదుర్గఅమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల పూజలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండలం కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రుల పూజలు ప్రారంభమైనవి ఈ రోజు అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణతో పూజలు నిర్వహించారు. ఉత్సవాలను ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురెందర్ రెడ్డి – సుగంధిని దంపతులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. వేదపండితులు అఖిల్ శర్మ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పీ ప్రతికంఠం హేమలత రాజు కోల లక్ష్మయ్య గ్రామ ప్రముఖులు భక్తులు పాల్గోన్నారు

# రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన నేత వైయస్ జగన్

**తాడేపల్లి: సీ కే న్యూస్ ప్రతినిధి,** వ్యవసాయంపై అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిస్సిగ్గుగా పచ్చి అబద్దాలు మాట్లాడారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఆధునిక వ్యవసాయానికి తానే ఆద్యుడినంటూ చంద్రబాబు అసెంబ్లీలో ఇచ్చిన ప్రజెంటేషన్ చూసి రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అన్న ఆలోచనలతో ఉన్న చంద్రబాబు, తన రైతు వ్యతిరేకతను ఏనాడు దాచుకోలేదని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేని పరిస్థితి ఒకవైపు, యూరియా కొరత మరోవైపు తీవ్రంగా ఉంటే, వాటిని పరిష్కరించలేని అసమర్థ సీఎం చంద్రబాబేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి చంద్రబాబు వ్యవసాయానికి తాను చేసిన కృషిని గురించి గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆక్షేపించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన నాయకుడుగా వైయస్ జగన్ పాలనలో చేసిన మంచిని కూడా వక్రీకరిస్తూ, అసెంబ్లీలో దిగజారుడు మాటలు మాట్లాడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు వ్యవసాయంపై సుదీర్ఘమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించని సీఎం చంద్రబాబు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ 'తన పాలనలో వ్యవసాయం చాలా బాగుంది, రైతులకు ఎటువంటి కష్టాలు లేవు, రైతులు ఎంతో సంతోషంతో ఉన్నారు. రైతులే యూరియాను ఎక్కువ వాడుతూ తప్పు చేస్తున్నారు, దీనివల్ల క్యాన్సర్ వంటి జబ్బులు వస్తున్నాయని' అన్నారు. మొత్తం మీద 62శాతం వ్యవసాయం మీద ఆధారపడ్డారు అని చెబుతూనే, రైతులు ఎటువంటి సమస్యలను ఎదుర్కొనడం లేదని ముక్తాయింపు నివ్వడం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనం.

### యూరియాపై చంద్రబాబు కొత్త సిద్దాంతం

చంద్రబాబు సిద్ధాంతం ప్రకారం రైతులు యూరియా వాడకం తగ్గించేయాలి. నేడు రాష్ట్రంలో యూరియా కొరత ఉంది, కాబట్టి యూరియా వినియోగాన్ని రైతులు తగ్గించుకోవాలి, దానివల్ల నాణ్యమైన పంటలు పండుతాయి, వాటికి మంచి మార్కెటింగ్ ఉంటుంది అని చెబుతున్నారు. అంతేకానీ రైతులకు కావాల్సిన యూరియాను ఇవ్వలేకపోతున్నాం, ప్రభుత్వ వైఫల్యాన్ని ఏ మాత్రం అంగీకరించడం లేదు. అసహ్యాన్ని జయించిన నేత చంద్రబాబు. తన మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటారని తెలిసి కూడా నిస్సిగ్గుగా మాట్లాడగలరు.

### డ్రిప్ ఇరిగేషన్ పైనా అబద్దాలేనా బాబూ?

ఈ దేశానికి డ్రిప్ ఇరిగేషన్‌ను తానే పరిచయం చేశానంటూ చంద్రబాబు అసెంబ్లీలో లేని గొప్పలను చెప్పుకున్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను ఆనాడు పీఎం వాజపేయ్‌కు చెప్పి, వన్‌మెన్ కమీషన్ కింద ఇజ్రాయిల్‌కు వెళ్ళినని, శాస్త్రీయంగా పరిశోదనలు చేసి, దానిని పీఎంకు ఇస్తే, దానిని ఆయన ఈ దేశంలో అమలు చేశారంటూ చంద్రబాబు తన గొప్పతనంను చెప్పుకున్నారు. కానీ డ్రిప్ ఇరిగేషన్ ఈ దేశంలో ఎప్పుడు ప్రారంభమైందని చూస్తే, 1980లోనే తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటకలో రైతులే ఇతర దేశాల్లో వాడకాన్ని చూసి దీనిని ప్రారంభించారు. 1987లో ఎన్‌సీపీఏ డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రారంభించింది. 1991లో కేంద్రం దీనిని చేపట్టడం వల్ల ఏపీలో కూడా ఈ విధానం ప్రారంభమైంది. చంద్రబాబు 1995లో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి సీఎం అయ్యాడు. ఆయన సీఎం కాకముందే ఇరవై ఏళ్ళుగా దేశంలో డ్రిప్ ఇరిగేషన్ విధానం అమలులో ఉంది. ఎటువంటి సిగ్గు లేకుండా తాను వచ్చిన తరువాతే ఈ విధానం దేశంలో ప్రారంభమైందని అసెంబ్లీలో చంద్రబాబు చెప్పుకోవడం ఆయన దివాలాకోరుతనంకు నిదర్శనం.

### గిట్టుబాటు ధరలు ఎవరి హయాంలో ఎంతో తెలుసా?

రైతులకు సంబంధించి గిట్టుబాటు ధరలపై చంద్రబాబు మాట్లాడుతూ మిరపకు రికార్డు లేదు అన్నారు. మరోవైపు వ్యవసాయశాఖ మంత్రి మిర్చిపంటను ఈ-క్రాప్ కింద రికార్డు చేశామని చెబుతున్నారు. కానీ చంద్రబాబు తన వద్ద ఎటువంటి రికార్డు లేకపోవడం వల్ల వారిని ఆదుకోలేకపోయామంటూ మాట్లాడారు. దీనితో పాటు తాను ఉల్లి, పత్తి, మామిడి, టమాటా పంటలకు మద్దతు ధర కల్పించానంటే ఆర్భాటంగా ప్రకటించుకున్నారు. వైయస్ జగన్ హయాంలో, ఇప్పుడు చంద్రబాబు హయాంలో పంటకు కల్పించిన గిట్టుబాటు ధరలను ఒకసారి పరిశీలిస్తే...

- వైయస్ జగన్ హయాంలో ధాన్యం క్వింటాకు రూ.1800 నుంచి రూ.2000 ఉంటే, చంద్రబాబు హయాంలో రూ.1150 నుంచి రూ.1400 మాత్రమే ఉంది.
- కందులు జగన్ హయాంలో క్వింటా 10,200 నుంచి రూ.11,800 ఉంటే చంద్రబాబు హయాంలో 5500 నుంచి 6200లకు పడిపోయాయి.
- మినుములు జగన్ హయాంలో క్వింటా రూ.9200-9850 వరకు ఉంటే, చంద్రబాబు హయాంలో రూ.6000 లకు తగ్గిపోయాయి.
- పెసలు జగన్ హయాంలో క్వింటా 9100-9700 వరకు ఉంటే, చంద్రబాబు హయాంలో రూ.5000-5200 లకు తగ్గిపోయాయి.
- సజ్జలు జగన్ హయాంలో క్వింటా రూ.2860-3650 వరకు ఉంటే, చంద్రబాబు హయాంలో హయాంలో రూ.1800-2000 లకు తగ్గిపోయాయి.
- మిర్చి వైయస్ జగన్ హయాంలో రూ.21,000 - 27,000 ఉంటే చంద్రబాబు హయాంలో రూ.8000 - 11,000 లకు పడిపోయాయి.
- పొగాకు జగన్ హయాంలో క్వింటా రూ.15000 -18000 ఉంటే, చంద్రబాబు హయాంలో రూ.100 - 300 వరకు పడిపోయింది.
- ఉల్లికి వైయస్ జగన్ హయాంలో రూ.4000 - 12000 లకు అమ్మితే, చంద్రబాబు హయాంలో క్వింటా ఉల్లి కేవలం రూ.300 లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి కల్పించారు. రైతుల గోడును పట్టించుకోకుండా ఉల్లి రైతును ఆదుకున్నాను అని చెప్పుకుంటున్నారు.
- వైయస్ జగన్ హయాంలో టమాటా కిలో రూ.20-25 ఉంటే, మీ హయాంలో రూ.1.50 కి పడిపోయింది.
- జగన్ హయాంలో కోకో 950-1050 ఉంటే, మీ హయాంలో రూ.240-500 కి పడిపోయింది.
- చీనీ టన్ను జగన్ హయాంలో రూ.30,000 - రూ.1 లక్ష వరకు రైతులు అమ్ముకున్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.7000 - 14000
- మామిడికి జగన్ హయాంలో క్వింటా రూ.2200 - 2900 ఉంటే, చంద్రబాబు హయాంలో రూ.200 లకు పడిపోయింది.

మద్దతుధరలను ధైర్యంగా ప్రకటించిన సీఎం వైయస్ జగన్

దమ్మున్న నాయకుడు ఈ రాష్ట్రానికి సీఎం అయితే, రైతులు పండించిన పంటలకు మా ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరలు ఇవీ అని బహిరంగంగా రేట్లను ప్రకటించారు. ఆ పని ఆనాడు సీఎంగా వైయస్ జగన్ చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ ప్రతులను కూడా మీడియాకు చూపిస్తున్నాం. మా ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసింది. ఈ రేట్లకే రైతులకు మద్దతుధర కల్పిస్తామని బహిరంగంగా చెప్పిన నాయకుడు వైయస్ జగన్. దాని ప్రకారం రైతులకు అండగా నిలిచారు. ధరల స్థిరీకరణ నిధి కింద చంద్రబాబు హయాంలో 3,74,680 మంది రైతులకు రూ.3,322.15 కోట్లు ఇచ్చారు. అదే వైయస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో 6,16,991 మందికి రూ. 7,746.31 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చారు.

### సోమశిల కింద రెండో పంటకు తొలిసారి నీరిచ్చారంటూ అబద్దాలు

'సోమశిల కండలేరు కింద ఎప్పుడూ రెండు పంటలు వేయరూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెండో పంటకు తొలిసారి నీరు ఇవ్వడం వల్ల పంటల విస్తీర్ణం పెరిగి యూరియా కొరత ఏర్పడింది' అంటూ చంద్రబాబు కొత్త సూత్రీకరణ చేశారు. మిడిమిడి జ్ఞానంతో సీఎం స్థానంలో ఉండి చంద్రబాబు మాట్లాడటం చూసి నెల్లూరు రైతులు నవ్వుకుంటున్నారు. 2004 వరకు సోమశిలలో 36 టీఎంసీలకు మించి నీటిని నిల్వ ఉంచేవారు కాదు, దీనివల్ల నీరులేక ఒక్క పంటకే నీరు ఇచ్చేందుకు ఇబ్బంది పడేవారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయిన తరువాత సోమశిలలో దాదాపు 74 టీఎంసీలను నిల్వ చేసి, దాదాపు అన్ని సంవత్సరాల పాటు రెండోపంటకు నెల్లూరు జిల్లాకు నీరుఇచ్చారు. అలాగే వైయస్ జగన్ సీఎంగా ఉన్న అయిదేళ్ళపాటు కూడా రెండోపంటకు ఈ రిజర్వాయిర్ నుంచి నీటిని ఇచ్చారు. వాస్తవాలను తెలుసుకోకుండా సీఎంగా చంద్రబాబు మాట్లాడిన మాటలు పచ్చి అబద్దాలు. దీనిపై నెల్లూరుకు వచ్చి రైతులతో మాట్లాడితే వాస్తవాలు తెలుస్తాయి. చంద్రబాబు సీఎం అయిన తరువాత నెల్లూరు ప్రాంతానికి రెండోపంటకు నీరివ్వడం ఇదే తొలిసారి, అదీ అయన గొప్పతనం.

### అన్నదాత సుఖీభవ కింద ఎంత ఎగ్గొట్టారో చెప్పాలి

వరి అనేది తినడానికి పనికిరాదు, ఆల్కాహాల్ తయారీకి వాడుకోవాల్సిందేనని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. ధాన్యం గిట్టుబాటుధర లేక క్వింటా రూ.12వేలకు రైతులు అమ్ముకుంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెట్టే దిక్కులేదు. నీళ్ళు ఉంటే వరి తప్ప మరో పంట పండించుకునే అవకాశం లేదని, తాను ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాను అని ఒకవైపు చెబుతూనే, వరి నాణ్యత తగ్గితే ఆల్కహాల్‌కు ఉపయోగించుకోవాలని చెబుతున్నాడు. అన్నదాత సుఖీభవ పథకాన్ని పూర్తిగా అమలు చేశాను అని చెప్పుకుంటున్నాడు. కేంద్రం ఇచ్చే దానితో సంబంధం లేకుండా రూ.20వేలు ప్రతి రైతుకు ఇస్తాను అని చెప్పారు. ఇప్పుడు కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిసి ఇస్తాను అని మాట మార్చేశారు. దీనిలో కూడా తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు. కనీసం రెండో ఏడాది కూడా అరకొరగా అది కూడా 54 లక్షల మందికి గానూ కేవలం 48 లక్షల మందికే ఇచ్చారు. ఎందకు రైతుల సంఖ్య తగ్గిందీ అని ప్రశ్నిస్తే, రైతులు చనిపోయారంటూ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతున్నారు. అంటే రైతులు చనిపోతే, ఆ కుటుంబాలకు చెందిన వారు వ్యవసాయం చేయడం మానుకున్నారా? కొందరికి అనవసరంగా ఇస్తున్నామని, వారిని తొలగించామని చెబుతున్నారు. చంద్రబాబు వాటర్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడారు. ఇరిగేషన్ కాలువలను ఉపాధి హామీ కింద పనులు చేస్తున్నామని చెబుతూ ఒకవైపు దోచుకుంటున్నారు, అదే కాలువలకు ఇరిగేషన్ శాఖ నుంచి బిల్లులు దండుకుంటున్నారు. ఈ అక్రమాల్లో కాలువ పనుల నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికి వదిలేశారు.

### యూరియాపై రెండు నాలుకల దోరణి

యూరియా కొరత లేదని మాట్లాడుతున్న చంద్రబాబు నిత్యం పత్రికల్లో వస్తున్న రైతుల గోడు గురించి ఏమంటారు? పొరుగు రాష్ట్రాల్లో కొరత ఏర్పడిందని, ఏపీలో కూడా అదే పరిస్థితి ఉందని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశానికే దిశానిర్దేశం చేశాను, వ్యవసాయానికి కొత్త మెలకువలు నేర్పించాను అని చెప్పుకునే చంద్రబాబు రాష్ట్రంలో యూరియా కొరతను ఎందుకు పరిష్కరించలేకపోయారు. వివిధ జిల్లాల్లో రైతులు యూరియా కోసం ఎలా బారులు తీరారో, ఎలా ఆందోళనలు చేస్తున్నారో పత్రికల్లో వచ్చిన కథనాలను ఈ సందర్భంగా మీడియా ద్వారా ప్రదర్శిస్తున్నాం. వీటికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. వీరంతా రైతులు కాదా? రైతుల కన్నా చంద్రబాబు వ్యవసాయంలో నిష్ణాతుడా? రైతులు ప్యానిక్ బయ్యింగ్ చేస్తున్నారంటూ మాట్లాడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులకు యాభైశాతం వరకు ఇచ్చాం కాబట్టే ఇబ్బంది ఏర్పడిందని అచ్చెన్నాయుడు మాట్లాడారు. ఆయన మాట్లాడిన వీడియోను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాం. ఈనెల 2వ తేదీన మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 'కేంద్రం మన రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో యాభైశాతం ప్రైవేటుకు, మిగిలిన యాభైశాతం ప్రభుత్వానికి కేటాయిస్తుంది. ప్రైవేటుకు ఎక్కువ కేటాయించడం వల్ల చాలా మంది రైతులు అటు రైతుభరోసా కేంద్రాల వద్ద తీసుకుంటున్నారు. కొంతమంది బయట తీసుకుంటున్నవారు ఇబ్బంది పడుతున్నారు.' అంటూ మాట్లాడారు.

# ఎమ్మిగనూరు లో ఘనంగా కామ్రేడ్ కె.తిక్కన్న మూడవ వర్ధంతి.

- సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,
- ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె. తిక్కన్నకు
- విప్లవ జోహార్లు అర్పించిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు.




**ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 22, సి కే న్యూస్**

విప్లవోద్యమ కార్మిక నేత సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె. తిక్కన్న మూడవ వర్ధంతి సభను సోమవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎస్.బాలరాజు అధ్యక్షతన సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న, నాయకులు పాల్గొని విప్లవకారుల మధ్యన ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి విప్లవ శ్రేణులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికే అంకితమయ్యాడని ,తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడన్నారు .తన చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడని ,ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకొని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబర్ 22వ తేదీన అర్ధరాత్రి అనారోగ్యంతో ఆదోనిలో మరణించారని తెలిపారు. ఆయన మరణం కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అన్నారు. కే .తిక్కన్న ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని, ఆయన మరణం పీడత ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అన్నారు .జిల్లాలో ప్రజల కోసం కార్మికుల కోసం రైతాంగ విద్యార్థి ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేడు మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 64 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు జరగకపోయినా ఆంధ్రకు అన్ని విధాల అన్యాయం జరుగుతున్న వీరికి పట్టింపు లేదని తెలిపారు. మరోపక్క ప్రగతిశీల శక్తులను, మేధావులపై , రచయితలపై ఉపా, దేశద్రోహం లాంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీవ్రమైన నష్టంగా వారు భావించారు.కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్న కు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు,ఎల్లప్ప,గిడ్డయ్య,జాన్, ఏఐకేఎంఎస్ నాయకులు నరసింహులు,శ్రీనివాసులు, ఉరుకుంద,పి.వై.ఎల్ నాయకులు ఎస్.రాజు,మెహబూబ్,ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది కర్మ యోగి అభియాన్ అవగాహన కార్యక్రమం



**గూడూరు : సి కే న్యూస్**

గూడూరు ఎంపీడీవో కార్యాలయం సోమవారం రోజున ఆది కర్మ యోగి అభియాన్ రెండు రోజుల మండల స్థాయి అవగాహన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమం ఆది కర్మయోగి అభయాన్ రూపొందించిందని ఇందులో గ్రామస్థాయిలో పనిచేసే వివిధ శాఖలు సమిష్టిగా ముందుకు వెళ్లి గిరిజన తండాలు, గుడాల అభివృద్ధికి కిందిస్థాయి నుంచి పాటుపడేలా కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. గూడూరు మండలంలో 12 గ్రామాలు ఈ కార్యక్రమం కింద ఎంపిక కావడం జరిగిందని ఆ గ్రామస్థాయి వివిధ శాఖల ఉద్యోగులకు సోమవారం రోజున మండల స్థాయిలో ఎంఈఓ రవికుమార్ ఎఫ్ఆర్ఓ చిట్టిబాబు, ఏపీఎం వీరయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగించారు మండలంలోని గుండంగా, పోనుగోడు, తీగల వేణి, అపరాజుపల్లి, కొల్లాపురం, బొద్దుగొండ, మాచర్ల, ఊట్ల మటువాడ,కోబుల్ తండా దామరవంచ, గోవిందాపురం గ్రామాల నుంచి విద్య, వైద్యం, ఆరోగ్యం, మంచినీరు, వెలుగు, ఐసిడిఎస్ మొన్న ఒక శాఖల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# మీ ఇంట్లో అత్యంత ప్రమాదకరమైన రూమ్, ఇక్కడ వేల మంది చనిపోతున్నారు.. ఎందుకు..: కార్డియాలజిస్ట్ హెచ్చరిక

గుండెపోటు లేదా హార్ట్ ఎటాక్ ఎక్కడైనా, ఎప్పుడైనా రావొచ్చు, మీకు ఈ లక్షణాలు ఉంటె కొన్ని పరిస్థితుల్లో మీరు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డిమిత్రి యారనోవ్ ప్రకారం, మీ బాత్రూమ్ అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వేల మంది ప్రతి ఏడాది బాత్రూమ్ లోనే మూర్ఛపోవడం లేదా చనిపోతున్నారని డాక్టర్ యారనోవ్ హెచ్చరించారు. మలబద్ధకం వల్ల ఈ ప్రమాదం సంభవిస్తుందని, దీనిని మీ బాత్రూంలో దాగి ఉన్న నిశ్శబ్దమైన ప్రమాదం అని అన్నారు.

మలబద్ధకం ఉన్నప్పుడు మలవిసర్జనకు మీరు ఎక్కువ ఒత్తిడి పెడితే అది మీ గుండెకు ప్రమాదకరమని డాక్టర్ యారనోవ్ అంటున్నారు. ఇలా ఒత్తిడి పెట్టడం వల్ల వల్సాల్వా మ్యాన్యువర్ అనే ప్రక్రియ ప్రేరేపించబడుతుంది. ఈ ప్రక్రియలో శ్వాసను బిగబట్టి, బలవంతంగా గాలిని బయటికి వదులుతాము. సాధారణంగా చెవిలో లేదా సైనస్‌లలో ఒత్తిడిని తగ్గించడానికి (ఉదాహరణకు, విమానంలో ప్రయాణించేటప్పుడు లేదా స్కూబా డైవింగ్ చేసేటప్పుడు), లేదా కొన్ని రకాల గుండె జబ్బులను (సుప్రావెంట్రిక్యులర్ టాచీకార్డియా) నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. అయితే, మలవిసర్జన సమయంలో ఈ విధంగా ఒత్తిడి పెట్టడం వల్ల ఛాతీలో ఒత్తిడి పెరుగుతుంది. దీనివల్ల గుండెకు రక్త సరఫరా తగ్గి బిపి పడిపోతుంది. చివరికి మెదడుకు వెళ్ళే ఆక్సిజన్ సరఫరా కూడా తగ్గుతుంది.

## మలవిసర్జన సమయంలో గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఎవరికీ అంటే :

**ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారికీ**

**హార్ట్ బీట్ సరిగా లేనివారికీ**

**ఎక్కువ మోతాదులో బిపి మందులు వాడుతున్నవీరికి**

మలబద్ధకం అనేది మలవిసర్జన కష్టంగా జరిగేది. సాధారణంగా మన ఆహారంలో ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల లేదా మీ దినచర్యలో మార్పుల వల్ల వస్తుంది. ఒకవేళ మీకు మూడు వారాల కంటే ఎక్కువ రోజులు మలబద్ధకం ఉంటే లేదా మలంలో రక్తం కనిపిస్తే లేదా తీవ్రమైన నొప్పి ఉంటే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

మలబద్ధకం సమస్యగా ఉంటుంది కాబట్టి, అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, బీన్స్ వంటి వాటిని ఎక్కువగా తినాలి. అలాగే ప్రాసెస్ చేసిన ఫుడ్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. శరీరానికి సరిపడా నీరు, ఇతర ద్రవాలు తాగడం చాలా ముఖ్యం. శారీరక శ్రమ, రోజూ వ్యాయామం చేయడం వల్ల మీ శరీరం చురుగ్గా ఉంటుంది.





# ఎండలు పెరిగిపోతున్నాయ్.. ఏసీ లేకున్నా ఇంటిని చల్లగా ఉంచుకోండిలా..!

కొన్నేళ్లుగా ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోతున్నాయి. వాతావరణంలో వేడి బాగా పెరుగుతోంది. దాని నుంచి ఉపశమనం పొందడానికి ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు ఉపయోగించాల్సిందే. వాటిని కొనడానికి అయ్యే ఖర్చుతోపాటు వాటి నిర్వహణ, విద్యుత్ ఖర్చు కూడా భరించాల్సిందే. అంతేకాదు పేదలు, మధ్య తరగతి వారు ఏసీలు, మంచి కూలర్లు కొనలేరు. ఏవైనా సాధారణ, తక్కువ ధరలో దొరికే అన్ బ్రాండెడ్ కూలర్లు మాత్రమే కొంటుంటారు. తద్వారా తగిన చల్లదనం ఉండదు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్దగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండానే.. మన ఇంటిని చల్లగా ఉంచుకోవచ్చు. వాటి వల్ల ఇంట్లో చల్లదనంతోపాటు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటి వినియోగం కూడా తగ్గుతుంది. మరి అవేమిటో తెలుసుకుందామా..?



### పైకప్పుపై కోటింగ్, టైల్స్...

ఒకే అంతస్తు ఉండే వ్యక్తిగత (ఇండివిద్యుయల్) ఇళ్లు, అపార్ట్ మెంట్లలో అన్నింటికన్నా పై అంతస్తులో ఉండే ఫ్లాట్ల సీలింగ్ పైకి ఎండ నేరుగా పడుతుంది. అందువల్ల పైకప్పు (సీలింగ్) బాగా వేడెక్కి ఆ వేడి ఇంట్లోకి వస్తుంది. ముఖ్యంగా ఇలా పైకప్పు వేడెక్కి ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వినియోగించడం వల్ల ఫ్యాన్ పైకప్పు వేడిని గదిలోకి విడుదల చేసి.. వేడి మరింత పెరుగుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే పైకప్పు పైన నేరుగా ఎండ పడే ప్రాంతంలో కూల్ సిమెంట్ కోటింగ్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయించాలి.

కూల్ సిమెంట్ కోటింగ్ అంటే ఒక రకం క్రిస్టల్స్ కలిపి ఉన్న పొడి, సాధారణ సిమెంటు మిశ్రమం. తెలుపు రంగులో ఉండే ఈ మిశ్రమం సూర్యరశ్మిని ఏమాత్రం సంగ్రహించకుండా పరావర్తనం చెందిస్తుంది. అందువల్ల పైకప్పు వేడెక్కదు. ఇంటి లోపల చల్లగా ఉంటుంది. కూల్ సిమెంట్ మిశ్రమం కాకుండా కేవలం తెలుపు రంగులో ఉండే సాధారణ రిఫ్లెక్టివ్ కోటింగ్ లు కూడా లభిస్తాయి. వాటి వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. తెలుపు రంగుకు ఉండే పరావర్తన గుణం వల్ల పైకప్పు తక్కువగా వేడవుతుంది. ఇంటి లోపలి వైపు సీలింగ్ కు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో కోటింగ్ వేయిస్తే పైకప్పు వేడి ఇంట్లోకి ప్రవేశించకుండా ఉంటుంది.



ఇంట్లో పైకప్పుకు కొంచెం కిందుగా థర్మాకోల్ తో ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకోవడం వల్ల కూడా ఇంట్లో చల్లదనం నెలకొంటుంది. ముఖ్యంగా ఆఫీసులు, చిన్న చిన్న కార్యాలయాల్లో ఇవి ఎక్కువ ఉపయుక్తంగా ఉంటాయి.

డాబా పైన నేరుగా వదిలేయకుండా.. మొజాయిక్ టైల్స్ వంటివి వేయిస్తే కూడా పైకప్పు వేడవకుండా ఉంటుంది. దీనివల్ల ఇంట్లో చల్లగా ఉంటుంది.

### తెర చాపలతో ఎంతో ప్రయోజనం

ఇంట్లో కిటికీలు, తలుపుల వద్ద తెర చాపలను, నారతో తయారయ్యే చాపలను అమర్చుకోవడం వల్ల ఇంట్లోకి వేడి గాలి రాకుండా ఉంటుంది. ఈ చాపలు వేడిని అడ్డుకుంటాయి. దాంతో ఇంట్లోకి చల్లటి గాలి వీస్తుంది. ముఖ్యంగా ఇంట్లోకి గాలి వీచే దిక్కుల్లో ఉన్న కిటికీలు, తలుపుల వద్ద తెరచాపలు ఏర్పాటు చేసి, వాటిని తరచూ కొంత నీటితో తడుపుతూ ఉండడం వల్ల ఇంటి లోపలి ఉష్ణోగ్రత ఏకంగా నాలుగైదు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంటుంది. తెరచాపలే కాకుండా కూలర్లలో వినియోగించే తరహా గడ్డి చాపలు, మ్యాట్ లు కూడా లభిస్తాయి. అవి నీటిని ఎక్కువ సేపు పట్టి ఉంచుతాయి. దీంతో ఎక్కువ సేపు చల్లదనం ఉంటుంది. తెర చాపలు, మ్యాట్ ల వంటివి లేకపోతే కాస్త మందమైన బెడ్ షీట్లు, పెద్ద సైజు టవల్స్ వంటివి కూడా నీటితో తడిపి తలుపులు, కిటికీల వద్ద కట్టుకోవచ్చు.

### మొక్కలు పెంచితే ఎన్నో ప్రయోజనాలు

ఇంటి చుట్టూ ప్రదేశం ఉంటే మొక్కలు పెంచడం వల్ల చల్లదనం నెలకొంటుంది. అపార్ట్ మెంట్లు అయితే బాల్కనీలో కుండీలు పెట్టుకుని.. వాటిలో మొక్కలు పెంచొచ్చు. ముఖ్యంగా తీగ మొక్కలు పెంచడం వల్ల అవి ఎక్కువ వైశాల్యం విస్తరించి, చల్లదనాన్ని ఇవ్వగలుగుతాయి. ఇక ఇండివిద్యువల్ ఇల్లు అయి ఉండి.. ఇంటి చుట్టూగానీ, ముందు, వెనుకగానీ ఖాళీ స్థలం ఉంటే చెట్లు పెంచడం ఎంతో మంచిది. వాటి వల్ల అన్ని కాలాల్లోనూ ప్రయోజనం ఉంటుంది.

ఇంటి పైకప్పుపై చిన్నపాటి తోటను పెంచడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. దీనినే రూఫ్ టాప్ గార్డెన్ అంటారు. డాబాపై వీలైనంత వరకు గార్డెన్ ను ఏర్పాటు చేసుకోవడం వల్ల పైకప్పు వేడెక్కకుండా.. ఇల్లు చల్లగా ఉంటుంది. అంతేగాకుండా మనకు కావాల్సిన కూరగాయలు, పూలు వంటివీ మనమే పండించుకున్నట్లూ ఉంటుంది.

మొక్కలు, చెట్లు ఉన్న ఇళ్లు, పరిసరాల్లో.. చుట్టూ ఉన్న ప్రాంతాల కంటే రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.

### ఈ జాగ్రత్తలు చేపడితే మంచి చల్లదనం

సీలింగ్ వేడెక్కి ఉన్నప్పుడు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లను వినియోగించకుండా.. టేబుల్/పెడస్టల్ ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వంటి వాటిని చల్లదనం కోసం వినియోగించడం బెటర్. గదిలో నేలను నీటితో కడగడం వల్ల ఆ నీరు మెల్లగా ఆవిరవుతూ గదిలో ఉష్ణోగ్రత తగ్గుతుంది. రెండు పూటలా ఇలా చేయడం వల్ల చల్లగా ఉంటుంది.

ఇంట్లో అవసరం లేనప్పుడు లైట్లు ఆర్పేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆఫ్ చేయడం మంచిది. లేకుంటే ఆ పరికరాలు నడుస్తున్నంత సేపూ వేడి వెలువడుతూనే ఉంటుంది. దీంతో ఇంట్లో ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. అంతేకాదు ఎలక్ట్రానిక్ పరికరాలను ఆఫ్ చేయడం వల్ల విద్యుత్ బిల్లు కూడా తగ్గుతుంది. ఇంట్లో నేరుగా ఎండ పడని దిశల్లో ఉన్న కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం వల్ల ఇంట్లోకి గాలి ప్రవాహం పెరుగుతుంది. దానివల్ల కూడా చల్లదనం కలుగుతుంది. ఇదే సమయంలో ఎండ పడే దిశల్లో ఉన్న కిటికీలను మూసివేయడం, వీలైతే ఆ కిటికీలకు బయటివైపు నుంచి కర్టెన్లు వంటివి ఏవైనా అడ్డుగా పెట్టడం మంచిది. సాయంత్రం కాగానే కిటికీలను తెరిచి ఉంచాలి. అందువల్ల ఇంట్లోని వేడి బయటికి వెళ్లిపోయి.. చల్లగాలి లోపలికి వస్తుంది. వేసవి సమయంలో ఇంటి పైకప్పుపై, బయటి గోడలకు తెలుపు రంగు వేయించడం వల్ల ఇంట్లో చల్లదనం ఉంటుంది. ఇక ఇంట్లో ఎక్కువ వేడిని ఉత్పత్తి అయ్యేది వంట గదిలోనే. వంట గదిలోని వేడి బయటికి వెళ్లిపోయేలా వంట గదికి వెంటిలేటర్ ఉండేలా చూసుకోవాలి. ఈ వెంటిలేటర్లకు ఎగ్జాస్టింగ్ ఫ్యాన్లు అమర్చుకోవాలి. లేకుంటే వంట గదిలోని వేడి ఇంట్లో నిండిపోతుంది.

### మంచు గడ్డలు, నీటితో మ్యాజిక్..

ఏసీ లేకున్నా.. ఇంట్లోని ఏదైనా గదిలో బాగా చల్లదనం కావాలనుకుంటే మంచు గడ్డలు, చల్లని నీటితో సులువుగా వేడిని తగ్గించుకోవచ్చు. ఫ్రిజ్ లోంచి తీసిన ఐస్ క్యూబ్ లను గానీ, చల్లటి నీటినిగానీ ఏదైనా వెడల్పాటి పాత్రలో పెట్టి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా అమర్చాలి. కొద్దిసేపటిలోనే గదిలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోవడం గమనించవచ్చు. అయితే ఆ గదిలోకి బయటి నుంచి వేడి గాలి రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. అప్పుడు చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

మంచు లేకపోయినా సరే కేవలం సాధారణ నీటిని వెడల్పాటి పాత్రలో పోసి.. నేరుగా ఫ్యాన్ గాలి తగిలేలా పెట్టినా కూడా ఆ గదిలో రెండు మూడు డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు.

### శరీరాన్నీ చల్లగా ఉంచుకోండి

మనం ఇంటిని చల్లగా ఉంచుకునేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మన శరీరం వేడిగా ఉంటే ప్రయోజనం ఉండదు. అటు ఇంటిని చల్లగా ఉంచుకునే పని చేస్తూనే.. శరీరాన్ని చల్లబరిచేందుకు చల్లటి నీళ్లు, నిమ్మరసం, జ్యూస్ ల వంటివి తాగడం బెటర్. దీంతోపాటు రుమాలు వంటి దానికి చల్లటి నీటిలో తడిపి.. శరీరంలో రక్త ప్రసరణ చాలా ఎక్కువగా ఉండే మణికట్టు, మెడ వంటి ప్రాంతాల్లో పెట్టుకోవడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

ముఖ్యంగా ఎండాకాలంలో లేత రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మేలు. అంతేగాకుండా వస్త్రాలు కొంచెం వదులుగా కూడా ఉండేలా చూసుకోవాలి. కాటన్ వస్త్రాల వల్ల గాలి బాగా ఆడి, చెమట ఆరిపోతుంది. తద్వారా శరీరం చల్లగా ఉంటుంది. ఎండాకాలంలో చెమట ఎక్కువగా పట్టడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గిపోతుంది. ఇది ప్రమాదకర పర్యవసానాలకు దారితీస్తుంది. అందువల్ల నీరు ఎక్కువగా తాగాలి. తగినంత నీరు శరీరానికి అందితే.. చెమట కూడా ఎక్కువగా పట్టి శరీరం చల్లగా ఉంటుంది.

రాత్రి పడుకునేందుకు కూడా బెడ్ పై కాటన్ దుప్పట్లను, తలగడలకు కాటన్ తొడుగులకు వేయడం వల్ల చల్లటి అనుభూతి ఉంటుంది.

బాగా వేడిగా అనిపించినప్పుడుగానీ, రాత్రి నిద్రపోయే ముందుగానీ తల స్నానం చేయడం బెటర్. దీనివల్ల శరీరంలోని వేడి తగ్గిపోయి.. ఒకటి రెండు గంటల వరకు హాయిగా ఉంటుంది. నిద్రపోయే ముందు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడడంతోపాటు నిద్ర కూడా బాగా పడుతుంది.

### త్వరలో అందుబాటులోకి కొత్త తరహా పాలిమర్

ఎండల నుంచి రక్షణ కల్పించి ఇంట్లో చల్లదనాన్ని కలిగించేలా ఇటీవలే శాస్త్రవేత్తలు కొత్త తరహా పాలిమర్ ను అభివృద్ధి చేశారు. అది సూర్యరశ్మిని చాలా వరకు పరావర్తనం చెందించే ఈ పాలిమర్ ధర కూడా తక్కువే ఉంటుందని చెబుతున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు సహా అన్ని చోట్లా ఈ పాలిమర్ పొరను వినియోగించుకోవచ్చు.

# అయ్యో! తాప్సీకి ఈ పిచ్చేంటి? జీరో సైజ్ నుంచి మైనస్ సైజ్‌కి!



జీరో సైజ్ మీద ప్రేమ, మమకారం ఉండాలి కానీ, మరీ ఈ రేంజులో ఉంటే ప్రమాదం. ఒకప్పుడు బెబో కరీనా కపూర్ %-%తషాన్%-% కోసం ఇలాంటి ప్రయోగాలు చేసినా కానీ, అప్పటి కాలం వేరు.. పరిస్థితులు వేరు. ఇప్పటి సన్నివేశం పూర్తిగా వేరు. ఇప్పుడు బొద్దుగుమ్మలు కూడా ఇండస్ట్రీలో దూసుకెళుతున్నారు. రూపం కంటే ప్రతిభ, చాణక్యం చాలా ముఖ్యం.

కానీ కాలం కాని కాలంలో తాప్సీ పన్ను ప్రయోగాలేమిటో అర్థం కాని పరిస్థితి. సైజ్ జీరోపై ఎంత పిచ్చి వ్యామోహం పెంచుకున్నా, అందం ఆకృతిపై మమకారంతో మరిగిపోతున్నా.. మరీ ఇంత మైనస్ సైజ్ కి వెళ్లిపోవడం సమంజసం కాదేమో! అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తాప్సీ పన్ను తిండి తింటోందా లేదా? అందం కోసం బక్కచిక్కిన దేహం కోసం, సన్నజాజి నడుము కోసం పాకులాటలో కనీస తిండిని మర్చిపోతే ఎలా? ఆ కళ్లు గుంటలు పడిపోయేంతగా తాప్సీ పన్ను ఈ సాహసాలేంటీ? అంటూ నిలదీస్తున్నారు అభిమానులు.

ఏది ఏమైనా.. ఎవరు ఏం చెప్పినా తాప్సీకి జీరో సైజ్ పై ఉన్న మమకారం అంత తేలిగ్గా వదిలిపోదు. దానికోసం ఎంతకైనా వెళుతుంది. ఇప్పుడు బ్లాక్ ఫ్రాక్‌లో తాప్సీ సన్నజాజి రూపం మైమరిపిస్తున్నా కానీ, మరోవైపు మరీ ఇలా చిక్కిపోతే అనారోగ్య సంకేతం! అంటూ కంగారు పడే అభిమానులు ఉన్నారు. తాప్సీ పన్ను ఎన్ని చేసినా బ్యాలెన్స్ చేయకపోతే కష్టం. అందువల్ల ఈ రింగుల జుత్తు సుందరి విషయాన్ని వేగంగా అర్థం చేసుకుంటే మంచిదని అభిమానులు సూచిస్తున్నారు.

ఇటీవలే విదేశీ బోయ్ ఫ్రెండ్ మాథ్యూస్ బో ని పెళ్లాడిన తర్వాత తాప్సీ బొత్తిగా రంగుల ప్రపంచానికి దూరమవుతోందనే ఆవేదన అభిమానుల్లో అలానే ఉంది. తాప్సీ నటించిన సినిమా విడుదలై చాలా కాలమే అయింది. అందువల్ల ఆందోళన మరింత పెరుగుతోంది. అయితే తాప్సీ ఇప్పుడు వరుసగా ప్రయోగాలు చేస్తోంది. మూడు ప్రయోగాత్మక స్క్రిప్టులను ఎంపిక చేసుకుని వాటిలో నటిస్తోంది. వో ల్కీ హై కహన్? , గాంధారి, ముల్క్ 2 ఇవన్నీ వేటికవే భిన్నమైన కథలతో రూపొందుతున్న చిత్రాలు. ఇవన్నీ నిర్మాతలకు డబ్బు తెచ్చినా తేకపోయినా తాప్సీకి మాత్రం పేరు తెచ్చేవే!!

ఐశ్వర్య మీనన్ మోడరన్ వేర్ ని చంపేసింది





మీనాక్షి చౌదరి చీరలో అతిలోక సుందరి లాగా ఉంది

# 'మిరాయ్' సంచలనం భవిష్యత్ ఎలా?

ఎట్టకేలకు కార్తీక్ ఘట్టమనేని దర్శకుడిగా %-%మిరాయ్%-% తో భారీ హిట్ అందుకున్నాడు. 50 కోట్ల బడ్జెట్ లోనే భారీ వసూళ్ల చిత్రాన్ని అందిచడంతో కార్తీక్ పేరు మార్మోగుతోంది. ఇలాంటి సక్సెస్ కోసం కార్తీక్ ఇప్పటి నుంచి కాదు కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నాడు. కెమెరా మెన్ గా కెరీర్ ప్రారంభించిన కార్తీక్ రెండు సినిమాల అనంతరమే %-%సూర్య వర్సెస్ సూర్య%-%తో డైరెక్టర్ గా ఎంట్రీ ఇచ్చాడు. ఆ సినిమాకు దర్శకత్వంతో పాటు కెమెరా బాధ్యతలు చేపట్టాడు. ఆ సినిమా కంటెంట్ కొత్తగానే ఉంటుంది. కానీ ఎందుకనో కనెక్ట్ అవ్వలేదు.బేసిక్ గా కెమెరా మెన్ కావడంతో? తెరపై ఆ కథను అంతే అందంగా మలిచాడు. కానీ వైఫల్యం ఎదురవ్వడంతో మళ్లీ డైరెక్టర్ గా సెకెండ్ ఛాన్స్ రావడానికి దశాబ్దం సమయం పట్టింది. మాస్ రాజా రవితేజ %-%ఈగల్%-% తో అవకాశం ఇచ్చాడు. కానీ ఈ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. దీంతో కార్తీక్ డైరెక్టర్ అవ్వడానికి మరో దశాబ్దం పడుతుందా? అన్న సందేహం వ్యక్తమైంది. కానీ కార్తీక్ ఈసారి డైరెక్షన్ ని మాత్రం వదల్లేదు. ఎలాగూ తేజ సజ్జాని పట్టుకుని కథతో ఒప్పించి %-%మిరాయ్%-% పట్టాలెక్కించాడు. అప్పటికే %-%హనుమాన్%-% తో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న తేజ ఈ సినిమాకు కమిట్ అవ్వడంతో బజ్ ఏర్పడింది.అటుపై %-%మిరాయ్%-% నుంచి రిలీజ్ అయిన ఒక్కో ప్రచార చిత్రం సినిమాకు అంతకంతకు హైప్ పెంచింది. రిలీజ్ ఆలస్యమైనా? బజ్ ఎక్కడా తగ్గలేదు. కంటెంట్ సహా తేజ అప్పిరియన్స్ తో గ్రాండ్ విక్టరీ అందుకున్నారు. ఈ సినిమాకు కూడా కార్తీక్ కెమెరా పనులు చక్కబెట్టిన సంగతి తెలిసిందే. మరి ఇంత పెద్ద సక్సెస్ తర్వాత కార్తీక్ కెరీర్ ని ఎలా ప్లాన్ చేస్తున్నాడు? ఎప్పటిలాగే దర్శకత్వంతో పాటు తన సినిమాలకు తానే కెమెరా మ్యాన్ అవుతాడా? లేక ఆ బాధ్యతల నుంచి తప్పుకుని దర్శకుడిగానే ఉంటాడా? అన్నది చూడాలి. %-%మిరాయ్%-% సక్సెస్ నేపథ్యంలో ఇంకా మంచి పెద్ద డైరెక్టర్ అవుతాడని పలువురు ప్రశంసించిన సంగతి తెలిసిందే.రవితేజ కూడా రిలీజ్ కు ముందు మంచి బూస్ట్ ఇచ్చారు. ఆ వాక్కు ఫలించింది. హిట్ అందుకున్నాడు. మరి కార్తీక్ ఘట్టమనేని భవిష్యత్ ని ఎలా ప్లాన్ చేస్తున్నాడు? అన్నది తెలియాలి. యువ ప్రతిభావంతుకుల టాలీవుడ్ స్టార్స్ అవకాశాలివ్వడానికి ఎంత మాత్రం వెనుకడుగు వేయరు. ప్రశాంత్ వర్మ ఇండస్ట్రీలో అలా ఎదిగిన వారే. ఇప్పుడే ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తోనే సినిమా చేస్తున్నాడు. ఇంకా పెద్ద పెద్ద స్టార్లు అవకాశాలు కల్పిస్తున్నారు. భవిష్యత్ లో కార్తీక్ ఘట్టమనేని కూడా ఇలాంటి అవకాశాలతో బిజీ అవ్వాలని ఆశీద్దాం.